సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

బుధవారం 21-8-2024

సంపుటి: 20 సంచిక: 127

పేజీలు: 4 వెల: రూ.1

# అకేసియా దుంగలు 'అడవి' దొంగలపాలు!



(ఫొటో గూగుల్)

- ఈ కలప రవాణాకు టేకు మాదిరిగానే ఆంక్షలు
- కానీ అటవీ అధికారుల సహకారంతోనే జిల్లా దాటింపు
- లారీకి రూ.50 వేలు దండుకున్న రేంజ్ అధికారులు
- మొత్తం పది లారీలు అనకాపల్లి ప్రాంతానికి తరలింపు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

గృహావసరాలకు వినియోగించే కలపలో అత్యంత విలువైన టేకు తర్వాత స్థానంలో ఉన్నది అకేసియా జాతి కలప. టేకు చెట్లు ఎదిగిన తర్వాత వాటి కటింగ్, సా(కోత) మిల్లులకు తరలింపు వ్యవహారంలో అటు రెవెన్యూ, ఇటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ల పరంగా ఎన్ని నిబంధనలు పాటించాలో, అకేసియా చెట్ల విషయంలోనూ అదే మాదిరిగా వ్యవహరించాలి. కానీ జిల్లాలో అకేసియా ప్లాంటేషన్ పెద్ద ఎత్తున జరిగిన జిరాయితీ భూముల్లో అటు రెవెన్యూ, ఇటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అనుమతులు లేకుండానే అటవీశాఖ అధికారుల ప్రమేయంతోనే యథేచ్ఛగా జిల్లా దాటించేస్తున్నారు. నిబంధనల ప్రకారం అకేసియా చెట్టు పెరిగి మాను అయిన తర్వాత దాన్ని కటింగ్ చేయాలంటే.. జిరాయితీ భూమిలో పెంచితే రెవెన్యూ శాఖ అనుమతులు తీసుకొని, ఆ పర్మిట్‌తో అటవీ శాఖ నుంచి సా మిల్లుకు తరలించేందుకు అనుమతి కూడా తీసుకుని పంపాల్సి ఉంటుంది. కానీ కుప్పిలి నుంచి లావేరు మండలం సుభద్రాపురం వరకు ఎచ్చెర్ల నియోజకవర్గంలో పెద్ద ఫారెస్ట్ టెరిటరీగా ఉన్న ఈ ప్రాంతంలో అకేసియా చెట్లను పెద్ద ఎత్తున పెంచుతున్నారు. అయితే ఎదిగిన తర్వాత ఈ చెట్ల కటింగ్, ట్రాన్స్‌పోర్ట్‌కు పర్మిషన్లు తెచ్చుకోవడం అంత సులభం కాదని భయపెట్టిన ఆ అటవీ టెరిటరీ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు లారీకి రూ. 50వేలు తీసుకుని రెండు రోజుల క్రితం పది లారీల లోడును అనకాపల్లి వరకు ఉన్న సా మిల్లులకు తరలించేందుకు సహకరించినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల భోగట్టా. బయటి వ్యక్తులకు అనుమానం రాకుండా అకేసియా దుంగల మీద ఉన్న బెరడును చెక్కించేసి నీలగిరి దుంగలుగా చూపించి జిల్లా బోర్డర్ దాటించేశారట. విచిత్రమేమిటంటే.. ఈ కథలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా ఉంటూ వ్యవహారాన్ని చక్కబెట్టిన ఉద్యోగి పాతపట్నం రేంజ్‌లో పని చేస్తున్నప్పుడు రిజర్వ్ ఫారెస్ట్‌లో టేకు మొక్కలను అక్రమంగా అమ్మేసిన కేసులో కొద్దికాలం సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత ఎంతో కొంత అపరాధ రుసుము చెల్లించి ఈ రేంజ్‌కు బీట్ ఆఫీసర్‌గా వచ్చినట్లు తెలిసింది. పది లారీల అకేసియా దుంగలను తరలించుకుపోతున్నారని ఫారెస్ట్ స్క్వాడ్ విభాగానికి తెలియడంతో చివరి రోజు ఒక లారీని రోడ్డు మీద పట్టుకున్నారు. అయితే వీరి వద్ద నుంచి స్క్వాడ్ కూడా సొమ్ములు తీసుకొని వదిలేశారని ఆరోపణలు ఉన్నాయి. కొందరు మాత్రం అపరాధ రుసుము కింద సొమ్ములు వసూలుచేశారని, దాన్ని డిపార్ట్‌మెంట్‌కు జమచేస్తారని చెబుతున్నారు.

అడ్మిషన్లు జరుగుచున్నవి
రవాణా సదుపాయం కలదు
డాక్టర్ దండి సూర్యనారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి
శ్రీ శ్రద్ధ ప్లేస్కూల్ A/C
(LKG to 5th Class)
Right Place for Right Education
కామేశ్వరి కళ్యాణమండపం దగ్గర, నందల జంక్షన్, నక్కవీధి, కలెక్టర్ బంగ్లా రోడ్డు, శ్రీకాకుళం. 99893 03703

TET - సైకాలజీ, తెలుగు ఇంగ్లీష్
DSC - SGT, SA - సోషల్, తెలుగు, బయాలజీ
సోషల్ మెథడ్స్- ఉపేంద్రనాయుడు సార్ - జూలై 7th
సైకాలజీ, ట్రైమెథడ్స్, PIE- సైదులు సార్ - జూలై 12,13,14
రైల్వే(RRB)/SSC/కానిస్టేబుల్స్/SI/BANK RPF AP
స్పెషల్ బ్యాచ్: అర్థమెటిక్, రీజనింగ్, ప్యూర్ మేథ్స్ 'చలం' రవి, M.వేణుగోపాల్, మల్లిక్, Ch.శంకర్, కృష్ణమూర్తి, Sirs చే
9AM - 7PM సెమినార్, 10 రోజులు ఫ్రీ డెమో క్లాసులు
SOLVE ACADEMY
పౌర గ్రంథాలయం, వైజాగ్-16 | RTC కాంప్లెక్స్, శ్రీకాకుళం
7569089825, 8688172010



- దోపిడీ వ్యవస్థకు మంగళం పాడుతున్న కూటమి సర్కార్
- మళ్లీ క్రియాశీలం కానున్న ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ
- ఇప్పటికీ బదిలీలకు జీవో జారీ చేసిన జీఏడీ
- కొత్త పాలసీకి ఈ నెలాఖరులో ఆమోదం.. అక్టోబర్ నుంచి అమలు

# సెబ్‌తో.. ఎక్సైజ్ మొత్తం గబ్బు!

**కంచే చేను మేసిన చందంగా అక్రమాలను అరికట్టడానికి గత వైకాపా సర్కారు ఏర్పాటుచేసిన సెబ్(స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) వ్యవస్థ మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టించేసింది. దశలవారీగా మద్యనిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన వైకాపా ఆపని చేయకపోగా ప్రభుత్వపరంగానే లిక్కర్ అమ్మించి ఆదాయం పెంచుకుంటే.. మద్యం అక్రమాలను అరికట్టాల్సిన సెబ్ సొంత లాభం చూసుకుంది. అక్రమార్కులతో కుమ్మక్కై దోపిడీపర్వానికి తెరతీసింది. ఈ తరుణంలో కొత్తగా అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం సెబ్‌కు మంగళం పాడేసి, పాత ఎక్సైజ్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. నాసిరకం మద్యం బ్రాండ్ల స్థానంలో గతంలో ఉన్న బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది.**

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్రంలో కొత్త ఎక్సైజ్ పాలసీ అమల్లోకి తెచ్చేందుకు చంద్రబాబు సర్కారు సన్నాహాలు చేస్తోంది. అందులోభాగంగా సెబ్ వ్యవస్థను రద్దు చేయాలని దాదాపు నిర్ణయించింది. ఈ నెలాఖరులో జరిగే కేబినెట్ మీటింగులో దీనికి ఆమోదముద్ర వేయనున్నారు. దాంతో 2020 మే నెలలో అప్పటి వైకాపా సర్కారు ఏర్పాటు చేసిన సెబ్ కాలగర్భంలో కలిసిపోనుంది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) పరిధిలో ఉంటూ జిల్లాస్థాయిలో పోలీసు బాస్‌ల కనుసన్నల్లో పనిచేసేలా ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఎక్సైజ్ శాఖను రెండు ముక్కలు చేసి 70 శాతం మందిని సెబ్‌కు కేటాయించారు. 30 శాతం సిబ్బందినే ఎక్సైజ్‌లో ఉంచారు. ఏఎస్పీల ఆధ్వర్యంలో పనిచేసే సెబ్‌కు నాటుసారా, మద్యంతో పాటు ఇసుక, గుట్కా, గంజాయి, పేకాట, పిక్కాటలను నియంత్రించే బాధ్యతలు కూడా అప్పగించారు. మద్యం అక్రమాల నియంత్రణకు ఏమాత్రం సహకరించకపోగా దోపిడీ వ్యవస్థగా మారిన సెబ్‌ను రద్దు చేయడమే ఉత్తమమని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుతం ఈ విభాగంలో పనిచేస్తున్న వారిని ఇతర శాఖల్లో సర్దుబాటు చేసేలా బదిలీ ప్రక్రియ చేపట్టేందుకు సాధారణ పరిపాలన శాఖ ఈ నెల 18న జీవో 75 జారీ చేసింది. ఆ మేరకు సెప్టెంబర్ ఐదో తేదీ నుంచి పదిరోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగనుంది. దాంతో మళ్లీ ఎక్సైజ్ శాఖే మద్యం వ్యవహారాలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించనుంది. దీనికోసం ప్రతి జిల్లాకు ఒక డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ), ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఉంటారు. బేవరేజెస్ కార్పొరేషన్, డిస్టిలరీ, ఎక్సైజ్ స్టేషన్లు, అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, టాస్క్ ఫోర్స్, చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి సిబ్బందిని సర్దుబాటు చేయనున్నారు.

### ఇన్నాళ్లూ అటు సర్కార్.. ఇటు సెబ్ దోపిడీ

మద్యనిషేధాన్ని అమలు చేయడంలో విఫలమైన గత సర్కారు అదే మద్యం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడంలో మాత్రం సక్సెస్ అయ్యింది. 2014–19 మధ్య ఐదేళ్ల కాలంలో ఎక్సైజ్ - మిగతా 4లో







# మలయాళ సినిమా పరువు పాయే..!

- 2017లో స్త్రీలపై లైంగిక దాడుల గురించి వేసిన కమిటీ
- ఏడేళ్ల తర్వాత నివేదికను పాక్షికంగా విడుదల చేసిన కేరళ ప్రభుత్వం
- అట్టుడికిపోతున్న మలయాళ సినిమా



ICC ONLY IN NAME; REMUNERATION GAP BETWEEN MEN AND WOMEN REMAINS HUGE

THE COMMITTEE

- The Justice Hema Committee was constituted following the abduction and sexual assault of a popular actress in 2017
- The committee, formed in response to a demand from the Women in Cinema Collective, was led by retired Justice K Hema, with veteran actor Sarada and former IAS officer K B Valsala Kumari as its members
- The report was submitted to the CM on Dec 31, 2019, but it was kept under wraps for nearly five years; 65 pages were redacted to protect the privacy of individuals when the report was finally released

VINDICATED: A file picture of Women in Cinema Collective members, who were instrumental in getting the govt to appoint the committee. WCC has welcomed the publication of Hema Committee report and urged the govt to take all necessary steps to study and act upon its recommendations

WHAT IT FLAGGED

- Besides widespread sexual exploitation of women, it cites lack of safety and security for women in the industry, including inadequate accommodation and transportation
- Basic safeguards, like the Internal Complaints Committee (ICC), existed only in name while women's rights were violated by not providing basic amenities such as toilets and changing rooms on film sets
- There is a huge disparity in remuneration between male and female artists; individuals working in various categories within the cinema industry are often silenced under the threat of being banned from work
- Contracts between employers and female employees are not executed in writing, leaving room for individual exploitation; there is a failure to pay even the agreed remuneration

WHAT IT SUGGESTED

- Enact a new statute with multiple provisions to prevent and protect women and to deter perpetrators from committing offences against them, given the limitations of PoSH Act in film industry
- One of the main provisions to be included in the statute is the constitution of a tribunal and the appointment of a retired district judge, preferably a woman with a minimum of five years of trial experience, to lead the tribunal
- Avoid hiring individuals with criminal backgrounds as drivers; ban alcohol and drugs at film sets; prevent the abuse of women through fan clubs
- Exclude individuals accused of serious crimes from the industry for a substantial period; prohibit banning individuals within the industry; Mandate the provision of toilets at film sets
- Culture minister Saji Cherian announced plans to organise a cinema conclave within "two months" to discuss all issues raised in the report

- దుప్పల రవికుమార్

మన తెలుగు సినిమా ప్రియులకు మొన్నటి కరోనా వరకు మలయాళ సినిమాల గురించి పెద్దగా తెలియదనే చెప్పాలి. పైగా మాలీవుడ్ మల్లు సినిమాలు అంటేసి గ్రేడు సినిమా హాళ్లలో ఆ మలయాళ సినిమాల మధ్య పోర్న్ చిత్రాల బిట్లు నాలుగైదు పెడతారని మాత్రమే తెలుగు వీక్షకులకు తెలిసేది. కాని, కరోనా తర్వాత ఇటీవల విడుదలైన మలయాళ చిన్న సినిమాలు మలయాళ సినీరంగం మీద గొప్ప గౌరవాన్ని కలిగించాయి. మానవ సంబంధాల్లోని అతి సూక్ష్మమైన సంబంధాలను నిలుపుకోవడంలో చేయవలసిన త్యాగాలను, నిజజీవితంలోని చిన్న చిన్న వైరుధ్యాలను, మనిషిని అప్పుడప్పుడూ మృగంగా మార్చే, మరికొన్ని సార్లు దేవునిగా మార్చే మనిషి బలహీనతలను ఒడిసి పట్టుకుని నిలువెత్తు వెండితెరపై హృద్యంగా ఆవిష్కరించడం మలయాళ సినిమా వారికే చెల్లిందని గొప్పగా చెప్పుకున్నాం. మమ్ముట్టి, మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్, దుల్కర్ సల్మాన్, ఫహద్ ఫాసిల్, నివిన్ పాలే, దిలీప్, జయసూర్య, సురేష్ గోపి, బిజు మీనన్, ఊర్వశి, శోభన, మంజు వారియర్, రేవతి, శ్రీవిద్య, పార్వతి తిరువోతు, నయనతార లాంటి మలయాళ నటీమణులు మన తెలిగింటి నటులైపోయారంటే అతిశయోక్తి కాదు. అలాంటిది మలయాళ సినిమా కళామతల్లి సిగ్గుతో చితికిపోయే కొన్ని అవమానకర విషయాలు ఇప్పుడు వెలుగు చూడడం విచారకరం.

నిన్న మంగళవారం కేరళలో బాంబు పేలింది. మలయాళ సినిమా ఒక్కసారి ఉలిక్కిపడింది. ఏడేళ్ల తర్వాత పాక్షికంగా విడుదల అయిన ఒక నివేదిక అందరినీ భుజాలు తడుముకునేట్టు చేసింది. పినరయి విజయన్ నేతృత్వంలో నడుస్తోన్న కేరళ ప్రభుత్వం ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయింది. ఏడేళ్లుగా నివేదిక గతి ఏమయిందని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు కేరళ ప్రభుత్వాన్ని తూర్పారబట్టాయి. మలయాళ సినిమా రంగంలో స్త్రీలు ఎదుర్కొంటున్న పలు రకాల వివక్షలపై 2017లో కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమ నేతృత్వంలో ఒక కమిషన్‌ను కేరళ ప్రభుత్వం వేసింది. జస్టిస్ హేమ నేతృత్వంలో రూపొందిన ఈ నివేదికను ప్రభుత్వం కావాలనే తొక్కిపెట్టిందని విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. మొత్తానికి సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకుని కేరళకు చెందిన పదముగ్గురు సీనియర్ జర్నలిస్టులు నివేదిక కోసం ప్రయత్నించారు. వారికి కేవలం 55 పేజీల నివేదికను ఆర్‌టిఐ కమిషనర్ అందించారు. అందులో ఉన్న విషయాలు సోమవారం పత్రికల్లో, వెబ్‌సైట్లలో ప్రచురించడంతో ఒక్కసారిగా కేరళలో కలకలం రేగింది.

### జుగుప్స కలిగిస్తున్న సినిమా పెద్దలు!

ప్రభుత్వం నియమించిన అనుభవజ్ఞుల కమిటీ మలయాళ సినిమా రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న అగచాట్లపై సీరియస్ అధ్యయనం చేసింది. ఇంకా సినిమా ప్రారంభం కాకముందే కొంతమంది నటీమణులను శారీరకంగా లొంగదీసుకోవడం గురించి తెలుసుకుని ప్రజలు నివ్వెరపోతున్నారు. కొన్ని అసహ్యకరమైన పనులు చేయడానికి అంగీకరించిన నటీమణులను ఆ పనుల స్థాయిని బట్టి ప్రత్యేక కోడింగ్ ఇవ్వడం వంటి జుగుప్సాకరమైన విషయాలు ఇప్పుడు బయటకు పొక్కాయి. నిజానికి ఈ కమిటీని ప్రభుత్వం 2017లో నియమించగా, రెండేళ్లకే అంటే 2019లోనే కమిటీ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. 2017లో కేరళలో ఒక ప్రమాద వార్త సంచలనం కలిగించింది. నడుస్తున్న వాహనంలో ఒక నటీమణిపై అత్యాచారం జరిగింది. పోలీసులు మలయాళ సూపర్ స్టార్ దిలీప్‌ను ఎనిమిదో ముద్దాయిగా అరెస్టు చేసారు కూడా. ఇప్పటికీ ఆ కేసు నడుస్తోంది. ఈ ఒక్క విషయమే కాకుండా, మొత్తంగా మలయాళ సినిమా రంగ పరిశ్రమ మహిళలు పనిచేయడానికి అనువుగా ఉందో లేదో తేల్చుమని కేరళ ప్రభుత్వం ఆ కమిటీని ఆదేశించింది. మరి ఎందుచేతనో ప్రభుత్వం ఆ నివేదికను వెల్లడించలేదు. మలయాళ సినిమా పరిశ్రమ పరువు పోతుందని భావించారేమో తెలియదు గాని, నివేదికను కేరళ ప్రభుత్వం నేలమాళిగలో నిక్షిప్తం చేసింది. ఐదేళ్ల తర్వాత కమిటీ నివేదికను పాక్షికంగా ఇప్పుడు బయట పెట్టించగలిగారు. 51 మంది సినిమా పరిశ్రమకు చెందిన వివిధ హోదాల్లో పనిచేసిన మహిళలతో సంప్రదించి, 295 పేజీలతో రూపొందించిన నివేదికలో విడుదలకు ముందే 63 పేజీలను తొలగించారు. అందులో ఏముందో ఎప్పటికీ తెలియకపోవచ్చని సినిమా రంగ అభిమానులు అనుమానిస్తున్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీ రూపొందించిన నివేదికలో పదాలను, పేరాలను, సమాచారాన్ని నిషేధించడమేమిటో ఎవరూ అర్థం చేసుకోలేకపోతున్నారు.

నిజానికి ఆ నివేదిక ప్రారంభ వాక్యాలు ఇలా సాగుతాయి.. "వినీలాకాశం మార్మికమైంది. దూరం నుంచి చూసేవారికి తళుకులీనే తారలు, అందాల చందమామ వీనులవిందుగా కనిపిస్తాయి. కాని, తరచి చూసిన వారికి అదే ఆకాశం భిన్నంగా కనిపిస్తుంది. ఆ నక్షత్రాలు తళుకులీనడం లేదు. చందమామ అందంగానూ లేదు. అందుకే మా నివేదిక మిమ్మల్ని హెచ్చరిస్తోంది. మీరు చూసేదేదీ నమ్మకండి. అది నిజం కాదు. కొన్నిసార్లు లవణమే చక్కెరలాగా గోచరిస్తుంది".

నటులుగా, దర్శకులుగా పేరున్న కొంతమంది మగరాయుళ్లు తమ ప్రవర్తనతో కొందరు నటీమణులను ఆశ్చర్యపరిచినట్టు నివేదికలో తెలుస్తోంది. వీరి అకృత్యాలు భరించలేక తల్లులను, సోదరీమణులను తమతో పాటు తెచ్చుకున్నట్టు కొందమంది చెప్పారట. మద్యం మత్తులో వారిని కూడా అనుభవించడానికి కొందరు సినిమా పెద్దలను ప్రభుత్వం దాయాలనే కొన్ని పేర్లను నివేదిక నుంచి తొలగించినట్టు అనుమానిస్తున్నారు. తాము బస చేసిన హోటల్ గదుల తలుపులను అర్ధరాత్రి తట్టడం, బలవంతంగా తమ గదుల్లోకి ఆ సమయంలో వచ్చేయడం, అలాంటి దుర్ఘటనలు ఎవరితోనైనా పంచుకున్నప్పుడు చంపేస్తామని బెదిరించడం లాంటి అనేక అవమానకరమైన పనులను, సినిమా రంగ పెద్దలు చేసిన నిర్వాకాలు వారు బయటకు చెప్పడం ఆ నివేదికలో స్పష్టంగా నమోదైంది. ఇష్టంలేకుండా కేవలం అవకాశాల కోసం బెదిరించి లొంగదీసుకున్న ఒక నటి, మరునాడు అదే దురహంకారపూరిత నటుడితో మొగుడూ పెళ్లాలుగా రొమాంటిక్ సీన్లలో నటించాల్సి రావడం ఒక పెద్ద శిక్ష. దీంతో ఆమె పదిహేడు టేకులు తీసుకున్నప్పుడు, సెట్లోనే బహిరంగంగా ఆ దర్శకుడు ఆమెను బూతులతో మందలించడాన్ని కూడా ఆ నివేదికలో పొందుపరిచారు. కొన్నిసార్లు కొంతమంది మహిళా ఆర్టిస్టులకు సెట్లలో కనీస మానవ హక్కులు మృగ్యమవడం, బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులు లేకపోవడం, మలమూత్ర విసర్జనలకు బాత్రూములు లభించకపోవడం వంటి అనేక విషయాలు ఇప్పుడు బయటకు పొక్కాయి. ఇలాంటి విషయాల గురించి ఎవరితోనైనా చర్చించినట్లయితే, ఆయా నటులను సోషల్ మీడియాలో రకరకాల మీములతో మానసికంగా హింసించడం చాలా మామూలు విషయమని - మిగతా 3లో

• ఎడిటోరియల్

# మంకీపాక్స్‌తో ముప్పెంత?

కరోనా తర్వాత ప్రపంచాన్ని దాదాపు అదే స్థాయిలో మరో వైరస్ భయపెడుతోంది. దాదాపు అదే వేగంతో విస్తరిస్తోంది. మంకీపాక్స్ లేదా ఎంపాక్స్ అని వ్యవహరిస్తున్న ఈ వైరస్ భారత్‌తో సహా ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. నాలుగేళ్ల క్రితం కరోనా ప్రభావంతో లక్షలాది మరణాలను చూసిన ప్రజలు మంకీపాక్స్ వల్ల కూడా తీవ్ర ముప్పు ఉంటుందేమోనని భయపడుతున్నారు. ఇప్పటికే ఈ వైరస్ ప్రపంచవ్యాప్తంగా 116 దేశాలకు విస్తరించిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ప్రకటించింది. 2022 నుంచే.. అంటే రెండేళ్లలోనే ఈ వ్యాప్తి జరిగిందని, లక్ష కేసులు నమోదయ్యాయని వెల్లడించింది. ఇప్పటివరకు 537 మరణాలు సంభవించాయి. కాగా మన దేశంలో రెండేళ్లలో 30 ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. మరణాలు మాత్రం లేవు. గత మార్చిలో చివరి కేసు నమోదు కాగా.. ఆ తర్వాత ఇంతవరకు కేసులు నమోదు కాలేదు. సరికొత్త భయాలు నెలకొన్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన హెల్త్ అడ్వయిజరీ కాస్త ఊరట కలిగించేలా ఉంది. కోవిడ్ తరహాలో ఈ వైరస్ అత్యంత ప్రమాదకారి కాదని పేర్కొంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటే వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చని స్పష్టం చేసింది. కోవిడ్ తరహాలోనే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించింది. భారత్‌లో దీని ప్రభావం అంతగా లేదని పేర్కొంది. అయితే పొరుగుదేశమైన పాకిస్థాన్‌కు ఈ వైరస్ పాకడంతో భారత ప్రభుత్వం హెల్త్ అలెర్ట్ జారీ చేసింది. 1958లో తొలిసారి ఈ వైరస్‌ను కోతుల్లో గుర్తించారు. 1970లో తొలిసారి ఓ మనిషిలో ఈ వైరస్ లక్షణాలు గుర్తించారు. కోతుల నుంచి వచ్చింది కనుక దీనికి మంకీపాక్స్ అనే పేరు పెట్టారు. ఎక్కువగా ఆఫ్రికా దేశాల్లోని మారుమూల ప్రాంతాల్లో మంకీపాక్స్ కేసులు భారీగా నమోదయ్యేవి. 2022 నుంచి వైరస్ విస్తరణ వేగం పుంజుకుని ఒక దేశం నుంచి మరో దేశానికి వ్యాపిస్తుండటంతో ప్రపంచం ఉలిక్కిపడింది. అప్పటినుంచే శాస్త్రవేత్తలు కూడా దీనిపై దృష్టి సారించి చికిత్స, నియంత్రణ చర్యలపై పరిశోధనలు ప్రారంభించారు. వైరస్ సోకిన వారికి శరీరంపై పొక్కులు ఏర్పడటం, జ్వరం, గొంతు ఎండిపోవడం, తల కండరాల నొప్పులు, వెన్నునొప్పి, నిస్సత్తువ వంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. మందులు తీసుకున్నా, తీసుకోకపోయినా రెండు నుంచి నాలుగు వారాలపాటు వైరస్ ప్రభావం చూపించి, ఆ తర్వాత తగ్గిపోతుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిని ఇది అధికంగా బాధిస్తుంది. కొన్ని సందర్భాల్లో మరణానికి కూడా దారితీస్తుందంటున్నారు. వైరస్ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత ఒకటి నుంచి 21 రోజుల్లోపు దాని ప్రభావం కనిపించడం మొదలవుతుంది. కరోనా మాదిరిగానే ఈ వైరస్ బారిన పడకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉండాలి. కాళ్లూచేతులు శుభ్రంగా కడుక్కోవాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మంకీపాక్స్ వైరస్‌లో రెండు వేరియంట్లు ఉన్నాయి. వీటిని క్లాడ్-1, క్లాడ్-2గా వ్యవహరిస్తున్నారు. క్లాడ్-2 కంటే క్లాడ్-2 వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. న్యుమోనియా, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, శ్వాసకోస సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. దీనివల్ల మరణాల రేటు గరిష్టంగా పది శాతం వరకు ఉంటుందంటున్నారు. తక్కువ ప్రమాదస్థాయి కలిగిన క్లాడ్-2 వేరియంట్ వల్ల శరీరంపై పొక్కులు ఏర్పడతాయి. జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనివల్ల సంభవిస్తున్న మరణాల రేటు ఒక్క శాతం కంటే తక్కువే. ఎక్కువ ప్రమాదకారి అయిన వేరియంటే ఇప్పుడు విస్తరిస్తోంది. లైంగిక సంబంధాల వల్ల ఇది వ్యాప్తి చెందుతుందంటున్నారు. నేరుగా ఒకరినొకరు తాకడంతో పాటు నోరు, ఇతర అవయవాల నుంచి వచ్చే స్రవాల వల్ల ఇది వ్యాపిస్తుంది. తాజాగా ఈ వైరస్ మన పొరుగున ఉన్న పాకిస్థాన్‌కు వ్యాపించినట్లు గుర్తించారు. దాంతో మనదేశంలోకి కూడా ప్రవేశించవచ్చన్న ఉద్దేశంతో కేంద్ర ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. పాకిస్థాన్‌లోని కూబర్ ఫక్తుంఖ్వాకు చెందిన ఒక వ్యక్తి ఇటీవల సౌదీ అరేబియా నుంచి తిరిగివచ్చాడు. అతనిలో ఎంపాక్స్ లక్షణాలు కనుగొన్నారు. దాంతో మనదేశంలోనూ అన్ని ఎయిర్‌పోర్టుల్లోనూ తనిఖీలు పటిష్టంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా బంగ్లాదేశ్, పాకిస్థాన్ సరిహద్దులపై దృష్టి సారించాలని సూచించింది. చర్మంపై దద్దుర్లు వంటి కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని కేంద్ర ఆరోగ్యశాఖ సూచించింది. ఈ లక్షణాలు కనిపించిన వారిని ఐసొలేషన్‌లో ఉంచాలని రాష్ట్రాలకు సూచించింది. కరోనా సమయంలో నిర్వహించినట్లు అన్ని ఆస్పత్రుల్లోనూ ప్రత్యేక వార్డులు సిద్ధం చేయాలని ఆదేశించింది. ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి పీకే మిశ్రా నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి అన్ని రాష్ట్రాలకు గైడ్‌లైన్స్ పంపారు. ఎంపాక్స్ చికిత్స కోసం రాష్ట్రాల స్థాయిలో ప్రత్యేక ఆస్పత్రులను గుర్తించాలని సూచించింది. అలాగే కరోనా సమయంలో చేసినట్లే అనుమానితులకు ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయించాలని, అందుకోసం పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని చెప్పింది. ఇక కేంద్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎంపాక్స్ వేరియంట్లను గుర్తించేందుకు 32 టెస్టింగ్ ల్యాబ్‌లు పని చేస్తున్నాయని వెల్లడించింది. అయితే దీనిపై భయపడాల్సిన అవసరం లేదని, అప్రమత్తంగా ఉంటే చాలని ఢిల్లీలోని సఫ్దర్ జంగ్ ఆస్పత్రి కమ్యూనిటీ మెడిసిన్స్ విభాగాధిపతి డాక్టర్ జుగల్ కిషోర్ అన్నారు. యూరప్, ఆఫ్రికా దేశాల్లోనే దీని వ్యాప్తి అధికంగా ఉందని, ఆసియా దేశాల్లో దీని ప్రభావం పెద్దగా లేదని ఆయన చెప్పారు. అయినా ముందుజాగ్రత్తలు మాత్రం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

## కళావేదిక నిర్మించిన పూర్వ విద్యార్థులు

(సత్యంన్యూస్, సంతకవిటి)

బొద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు విశ్రాంత ఉపాధ్యాయురాలు వల్లూరి విజయరత్నం ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలకు సుమారు రూ.2లక్షలు సేకరించి ఒక కళా వేదిక నిర్మంచారు. దీనిని ఎంపీటీసీసి సభ్యులు వల్లూరు గణేశ్ ప్రారంభిస్తూ ఉపాధ్యాయులు వివిధ కార్యక్రమాలు చేపడుతూ పాఠశాల ప్రవేశాలను, ఉత్తీర్ణతను పెంచాలని చూచించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు విజయరత్నం, వేణునాయుడు పాఠశాల కమిటీ చైర్మన్ వల్లూరు చిరంజీవి నాయుడు, గ్రామ పెద్దలు చెలికాని మహేష్, వైస్ చైర్మన్ మేరి, హెచ్ఎం మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు దామోదరరావు, పురుషోత్తం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## ప్రతీ ఇంటి ముందు ఒక మొక్కను నాటండి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం రూరల్)

మొక్కలతోనే మానవాళి మనుగడని, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని సింగుపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రవి కుమార్ అన్నారు. ఢిల్లీకి చెందిన గూంజ్ వారి సహకారంతో సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సింగుపురం వివేకానంద క్రీడా మైదానంలో సుమారు 25వేల మొక్కలను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు రవికుమార్ మొక్కల పంపిణీ ప్రారంభించి మాట్లాడుతూ ప్రతీ ఇంటి ముందు ఒక మొక్కను నాటి, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గూంజ్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు, మండల పరిధి గ్రామ ప్రజలు, పలు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.





విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి కె.వి.మహేశ్వర రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో పండ్లను అందజేశారు. అనంతరం పలు ముఖ్యమైన అంశాలపైన కాసేపు చర్చించారు.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం



ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డిని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పలు ముఖ్యమైన అంశాలపై కాసేపు చర్చించుకున్నారు.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం

# ముత్యంకు ఘన నివాళి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

తన తొలి రచన 'శ్రీకాకుళ ఉద్యమం – సాహిత్యం' గ్రంథం ద్వారా సాహిత్య ప్రపంచానికి పరిచయమైన డాక్టర్ కె.ముత్యం మృతికి పలువురు ప్రజా సంఘాల నాయకులు బుధవారం శ్రీకాకుళంలో ఘనంగా నివాళులర్పించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో అరుణోదయ కార్యాలయ ఆవరణలో ముత్యం సంతాప సభ నిర్వహించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య శ్రీకాకుళం జిల్లా కమిటి అధ్యక్షుడు మార్పు మల్లేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతమైన దక్షిణ తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా మారుమూల పల్లెలో జన్మించిన ముత్యం, అభివృద్ధిలో అంతే వెనుకబడి, పాలకుల తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఉత్తరాంధ్ర నేలలోని పోరాటాల పురిటిగడ్డ శ్రీకాకుళం జిల్లాలో సాహిత్య పరిశోధకునిగా ఎక్కువ కాలం గడిపి ఉద్యమాల నేపథ్య చరిత్రను గ్రంథస్థం చేసి సమాజ చైతన్యానికి ఎంతో దోహదపడ్డారని గుర్తుచేశారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ మాట్లాడుతూ శ్రీకాకుళ సాయుధ రైతాంగ గిరిజన పోరాట చరిత్రను సమగ్రంగా విశ్లేషించిన గొప్ప ప్రజా సాహిత్య పరిశోధకున్ని భౌతికంగా కోల్పోవడం ఉద్యమాలకు తీరని లోటన్నారు. సంతాప సభలో చింతాడ కృష్ణారావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు సవలాపురపు కృష్ణవేణి, గౌరవాధ్యక్షురాలు మార్పు సత్యవతి, కార్యవర్గ సభ్యురాలు చిన్నప్పన్నమ్మ, ప్రగతిశీల యూత్ లీగ్ జిల్లా నాయకులు సార జగన్, మహేష్, ప్రగతిశీల దళిత సంఘం అధ్యక్షుడు డి.అప్పారావు, కార్యవర్గ సభ్యుడు సవలాపురపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల తొలగింపు బాధాకరం: రెడ్డి శాంతి

(సత్యంన్యూస్, పాతపట్నం)



రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పేద వృద్ధులు, మహిళలు, వికలాంగుల పెన్షన్ల తొలగింపునకు సిద్ధమైందని, ఇది బాధాకరమని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఒకటో తేదీ రాగానే జగన్ వాలంటీర్ల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దే పింఛను అందజేసేవారని, అర్హత కలిగిన పింఛనుదారులపై కూడా వివక్ష చూపుతూ నోటీసులు ఇచ్చి పెన్షన్లు తొలగించే ప్రక్రియను కూటమి ప్రభుత్వం మొదలుపెట్టడం బాధాకరమన్నారు. పెన్షన్లపైనే ఆధారపడిన ఎంతోమంది పేద ప్రజల ఉసురును పోసుకుంటే చంద్రబాబుకు మంచి జరగదన్నారు. ఇటువంటి అరాచకాలకు పాల్పడితే ప్రజలు చూస్తూ ఊరుకోరని తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.


# బాలీవుడ్-సౌత్.. దూరం పెరుగుతోందా?




ఒకప్పుడు బాలీవుడ్ సినిమాకీ, దక్షిణాది చిత్రాలకూ స్పష్టమైన తేడా ఉండేది. మనవన్నీ 'సాంబార్ సినిమాలు' అని బాలీవుడ్ వాళ్లు కొట్టి పడేసేవారు. దక్షిణాది చిత్రాలకూ, ఇక్కడి మార్కెట్ కూ పెద్ద విలువ ఇచ్చేవారు కాదు. ఇండియన్ సినిమా అంటే, బాలీవుడ్ సినిమానే అని ప్రొపగాండ చేసేవారు. అయితే రోజులు మారాయి. బళ్లు ఓడలు, ఓడలు బళ్లూ అయ్యాయి. బాలీవుడ్ వైభవం మసకబారిపోయింది. అదే సమయంలో సౌత్ సినిమా సత్తా చాటింది. తెలుగు నుంచి బాహుబలి, ఆర్.ఆర్.ఆర్, పుష్ప లాంటి చిత్రాలు వచ్చాయి. కన్నడ సీమ కేజీఎఫ్, కాంతారలను దింపింది. మలయాళం ఎప్పటిలానే కంటెంట్ ని నమ్ముకొని సినిమాలు తీసింది, అద్భుతాలు సృష్టించింది. ఈ గ్యాప్‌లో బాలీవుడ్ మొత్తం చిత్తయిపోయింది. అక్కడ బడా స్టార్లు కూడా కుదేలైపోయారు. దక్షిణాది గొప్పదనం ఒప్పుకోక తప్పని పరిస్థితి వచ్చింది. ఇప్పుడు టాలీవుడ్ లేదు, బాలీవుడ్ లేదు. ఇండియన్ సినిమా అంతే. బాలీవుడ్‌స్టార్లు దక్షిణాది సినిమాల్లో పని చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. అయితే ఇప్పుడు మళ్లీ కొంతమంది పనిగట్టుకొని బాలీవుడ్, టాలీవుడ్ అంటూ వేరుచేసి మాట్లాడుతున్నారు. దక్షిణాది సినిమాల్ని, ఇక్కడి హీరోల్ని కించపరిచే వ్యాఖ్యలు చేస్తున్నారు. అర్షద్ వార్సీ ప్రభాస్‌పై చేసిన కామెంట్లు బాలీవుడ్‌కి సౌత్ ఇండియా అంటే ఎంత చిన్న చూపు ఉందో చెప్పకనే చెప్పాయి. ప్రభాస్‌ని ఆయన జోకర్‌తో పోల్చాడు. ఈ వ్యాఖ్యలు టాలీవుడ్‌లో దుమారం రేపాయి. తెలుగు చిత్రసీమనుంచి కొంతమంది అర్షద్‌కు కౌంటర్లు ఇచ్చారు. 'యానిమల్ 'సూపర్‌డూపర్ హిట్టవ్వడం బాలీవుడ్‌లో కొంతమందికి నచ్చలేదు. దానికి కారణం.. ఆ సినిమాకు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కావడం. ఓ తెలుగు దర్శకుడు తీసిన సినిమా అది. అందుకే ఏదో రూపంలో ఆ సినిమాని విమర్శిస్తూనే ఉన్నారు. సందీప్ ఏం ఆగలేదు. తన స్టైల్‌లో వాళ్లపై రివర్స్ ఎటాక్ చేసి నోళ్లు మూయించాడు. 'జవాన్' చూసికూడా అక్కడి జనాలు నోరెళ్లబెట్టారు. 'ఇంత రొటీన్ సినిమాకు ఇన్ని కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయ్' అంటూ విస్తుబోయారు. ఇదంతా దక్షిణాది ఎదుగుదల చూడలేకే. ఇవి చాలదన్నట్టు 'కాంతార'తో జాతీయ అవార్డు అందుకొన్న రిషబ్‌శెట్టి ఇటీవల బాలీవుడ్‌పై ఘాటైన విమర్శలు చేశాడు. కొన్ని బాలీవుడ్ చిత్రాలు మన దేశాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాయంటూ వివాదాస్పద కామెంట్లు చేశారు. ఇది బాలీవుడ్ వాళ్లకు నచ్చలేదు. 'జాతీయ అవార్డు వచ్చిందని ఏది పడితే అది మాట్లాడకు' అంటూ అక్కడి వాళ్లు ఫైర్ అవుతున్నారు. రిషబ్ పాతసినిమాల్ని, అందులోని క్లిప్పింగ్స్‌నీ ఏరి రిషబ్‌ని ట్రోల్ చేస్తున్నారు. 'కాంతార' జాతీయ అవార్డు వచ్చేంత గొప్ప సినిమా కాదని, అందులో రిషబ్ నటన కూడా ఆ స్థాయిలో ఉండదంటూ హేళనగా మాట్లాడుతున్నారు. ఇవన్నీ బాలీవుడ్ – దక్షిణాది మధ్య చిచ్చు పెట్టే అంశాలే. అమితాబ్చన్, కమల్ హాసన్, షారుఖ్ ఖాన్ లాంటి దగ్గజాలే భాషల మధ్య విభజన రేఖలు వద్దని, ఎక్కడ తీసినా సినిమా సినిమానే అని చెబుతుంటారు. ప్రతీ చిత్రసీమనీ గౌరవిస్తుంటారు. ఏ మాత్రం స్థాయి లేని కొంతమంది, తమ ప్రచారం కోసం ఇలాంటి పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తుంటారు. అన్ని ప్రాంతాల్ని ఏకం చేసే శక్తి సినిమాకు ఉంది. మంచి సినిమా వచ్చినప్పుడు భాషలకు అతీతంగా ఆదరించడం ప్రేక్షకుల గుణం. అదే ఉత్తరాదినీ, దక్షిణాదిని ఏకం చేసే సూత్రం.

– తెలుగు 360.కామ్ సౌజన్యంతో...

# గోపీచంద్ భలే తప్పించుకున్నాడే..!




సినిమా పరిశ్రమలో కథలు చేతులు మారడం అనేది చాలా కామన్. స్టోరీ నచ్చక ఒక హీరో రిజెక్ట్ చేస్తే.. ఆ కథ మరొక హీరోకు నచ్చడం, సినిమా చేయడం తరచూ జరుగుతూనే ఉంటుంది. అయితే అలా రిజెక్ట్ చేసిన కథలు హిట్టైతే హీరోలు ఎంత బాధపడతారో.. ఫ్లాప్ అయితే హమ్మయ్య బతికిపోయామని అంతకన్నా ఎక్కువ సంతోషపడతారు. ఇటువంటి పరిణామం టాలీవుడ్ మ్యాచో హీరో గోపీచంద్ కెరీర్ లోనూ చోటుచేసుకుంది. నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన ఒక డిజాస్టర్ మూవీ నుంచి గోపీ చంద్ చాలా తెలివిగా తప్పించుకున్నాడు. ఇంతకీ ఆ సినిమా మరేదో కాదు రూలర్. కెఎస్ రవికుమార్ డైరెక్ట్ చేసిన యాక్షన్ డ్రామా ఇది. సి.కె ఎంటర్‌టైన్‌మెంట్స్, హ్యాపీ మూవీస్ బ్యానర్లపై నిర్మితమైన ఈ చిత్రంలో బాలకృష్ణకు జోడిగా వేదిక, సోనాల్ చౌహాన్ నటించారు. భూమిక, షతాఫ్ ఫిగర్, జయసుధ, సాయాజీ షిండే తదితరులు ఇతర ముఖ్యమైన పాత్రలను పోషించారు. భారీ అంచనాలనడుమ 2019లో విడుదలైన రూలర్ డిజాస్టర్‌గా నిలిచింది. రొటీన్ కమర్షియల్ మూవీ అని సినిమా విశ్లేషకులు తేల్చేశారు. అలాగే బాలయ్య లుక్స్‌పై కూడా ఎన్నో విమర్శలు వచ్చాయి. అయితే వాస్తవానికి ఈ సినిమా కథ అసలు బాలయ్య కోసం రాసుకున్నది కాదు. ఆయన చేయాల్సింది కాదు. పరుచూరి మురళి దగ్గర నుంచి కథ తీసుకున్న డైరెక్టర్ కెఎస్ రవికుమార్.. మొదట గోపీచంద్‌తో సినిమా తీయాలని భావించారు. ఆయన్ను కలిసి కథ కూడా వినిపించారు. ఆల్మోస్ట్ ప్రాజెక్ట్ ఓకే అయింది. అయితే అప్పుడే డైరెక్టర్ సంపత్‌నంది గోపీచంద్‌కు సీటీమార్ స్టోరీని నెరేట్ చేశాడు. రూలర్ కన్నా సీటీమార్ కథే గోపీచంద్‌ను ఎక్కువగా ఆకట్టుకోవడంతో.. ఆయన కెఎస్ రవికుమార్‌కు నో చెప్పేశాడు. సరిగ్గా అదే సమయంలో ఎన్టీఆర్ కథానాయకుడు, మహానాయకుడు సినిమాల తర్వాత వచ్చే చిత్రం అన్ని హంగులతో ఉండాలని భావించిన బాలయ్య.. తన తదుపరి ప్రాజెక్ట్ ను కమర్షియల్ డైరెక్టర్‌గా పేరుగాంచిన కెఎస్ రవికుమార్‌కు అప్పగించారు. దాంతో గోపీచంద్ రిజెక్ట్ చేసిన కథతోనే బాలయ్యను మెప్పించి రూలర్ తీశారు. సీన్ కట్ చేస్తే.. సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణమైన పరాజయాన్ని మూటగట్టుకుంది.

– తెలుగు లైవ్స్.కామ్ సౌజన్యంతో...

# చిన్నజీన్స్‌లో మైండ్ బ్లాక్‌లుక్!!

టాలీవుడ్‌లో నటీమణులు ఎంతమంది ఉన్నా కూడా అందులో మంచు లక్ష్మికి ఉండే క్రేజే వేరు. మంచు లక్ష్మి తనతండ్రి మోహన్‌బాబు వారసత్వాన్ని అందిపుచ్చుకుని నటిగా పరిశ్రమలో అడుగుపెట్టింది. 2011లో "అనగనగా ఒక ధీరుడు" చిత్రంతో టాలీవుడ్‌లో ప్రవేశించిన మంచు లక్ష్మి, మొదటి సినిమాలోనే విలన్ పాత్రలో తన ప్రతిభను నిరూపించుకుంది. అమెరికాలో పుట్టి పెరిగిన మంచు లక్ష్మి, అక్కడే పలు టీవీ షోలలో కనిపించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయినప్పటికీ, తన మాతృభాష తెలుగు చిత్రాల్లో తనను ప్రూవ్ చేసుకోవాలని ఇండియాకు వచ్చి నటిగా స్థిరపడింది. తరువాత ఆమె 'గుండెల్లో గోదావరి' సినిమాలో హీరోయిన్‌గా నటించి, ప్రేక్షకుల మన్ననలు పొందింది. అంతేకాకుండా, ఆమె ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ప్రేక్షకుల ముందుకొచ్చి తన నటనా ప్రతిభను మరింత చాటుకుంది. మంచులక్ష్మి నటనతో పాటు నిర్మాతగా కూడా మంచి విజయాలు సాధించింది. సొంతంగా సినిమాలు నిర్మించి తనకు మరో కొత్త పాత్రను సృష్టించుకుంది. వీటితో పాటు, బుల్లి తెరపై కూడా ఆమె హోస్ట్‌గా కీర్తిని పొందింది. ముఖ్యంగా ఆమె హోస్ట్ చేసిన రియాలిటీ షోలు ప్రేక్షకుల ఆదరణ పొందాయి. ఇటీవల, మంచు లక్ష్మి ఇన్‌స్టాగ్రామ్‌లో పలు గ్లామరస్ ఫోటోలను షేర్ చేసింది. షార్ట్ జీన్స్‌లుక్‌లో ఉన్న ఈ ఫోటోలు నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు, మంచు లక్ష్మి వయసు పెరుగుతున్నప్పటికీ ఆమె అందం మరింత మెరుగుపడుతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫోటో షూట్ ద్వారా మంచు లక్ష్మి రాబోయే రోజుల్లో మరిన్ని గ్లామర్ పాత్రల్లో కనిపించే అవకాశం ఉందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మంచు లక్ష్మి చేతిలో రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. 'ఆదిపర్వం', 'అగ్నినక్షత్రం'. ఈ చిత్రాలు మాస్ ఆడియెన్స్‌కు చేరువయ్యేలా ఉండబోతున్నాయి. ఇటీవల విడుదలైన 'ఆదిపర్వం' టీజర్ యాక్షన్ మరియు థ్రిల్లర్ నేపథ్యంతో ఆకట్టుకుంటోంది. ఇక 'అగ్నినక్షత్రం' యాక్షన్ కథాంశంతో రూపొందుతుండడంతో, ఈ రెండు సినిమాలు మంచు లక్ష్మి కెరీర్‌కు మరింత ఊతమిస్తాయని భావిస్తున్నారు. 42 ఏళ్ల వయసులో ఉన్న మంచు లక్ష్మి ప్రస్తుతం హిందీ పరిశ్రమలో అడుగుపెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.


– తుపాకి.కామ్ సౌజన్యంతో...



## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

(సత్యంన్యూస్, ఆమదాలవలస)

నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే కూన రవికుమార్ కోరారు. పొందూరు డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ఆమదాలవలస మండలం తొగరాం డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని చంద్రబాబును కోరారు. సరుబుజ్జిలి మండలం రొట్టవలస జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి, బూర్జ మండలం నారాయణపురం ఆనకట్టు తిరిగి ఆధునీకరణ పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబును రవికుమార్ కోరారు.



## శివారు భూములకు నీరివ్వాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కలుగు చేసుకొని వంశధార కాలువలకు షట్టర్స్ బిగించి కాలువ చివరి భూముల వరకు నీరు ఇవ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కమిటీ మెంబర్ నంబూరు షణ్ముఖరావు కోరారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడుతూ వంశధారలో నీరు ఉన్నప్పటికీ రైతాంగానికి నీరు అందకపోవడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమే అన్నారు. 2009లో జరిగిన షెట్టర్స్ కుంభకోణం తర్వాత 15 సంవత్సరాలు గడుస్తున్నా పాడైపోయిన షట్టర్స్ స్థానంలో కొత్తవి వేయలేదని విమర్శించారు. మరోవైపు 900 టన్నుల షట్టర్స్ గోదాంలో మూలుగుతూ తుప్పు పడుతున్నాయని, వాటిని ఎందుకు బిగించడంలేదని ప్రశ్నించారు. వంశధార ఎడమ కాలువకు కొత్త షట్టర్స్ బిగించకుండా చివరి భూములకు నీరెలా ఇస్తారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో పాలిన సాంబమూర్తి, కొల్లి యల్లయ్య, ఉర్జాన లక్ష్మణరావు, హనుమంతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వినాయకచవితికి పందిరిరాట

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

వినాయకుడు అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగించి మంచి జరిగేలా చూడాలని కోరుతూ హారికా కనస్ట్రక్షన్స్ అధినేత హారికా ప్రసాద్, లయన్స్‌క్లబ్ ఆఫ్ హర్షవల్లి జోనల్ చైర్‌పర్సన్ కరణం శోభారాణి దంపతులు పూజలు నిర్వహించారు. వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా ఇలిసిపురం జంక్షన్‌లోని రైతుబజారుకు ఎదురుగా పందిరిరాట వేసి పూజలు నిర్వహించారు. అనంతరం హారికా ప్రసాద్ మాట్లాడుతూ అందరి జీవితాల్లో విఘ్నాలను తొలగించి విజయాలు చేకూర్చాలని కోరుతూ పూజలు నిర్వహించామని తెలిపారు. ప్రతీ ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయకచవితి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లాలోనే అతిపెద్ద వినాయక విగ్రహాన్ని నెలకొల్పి ప్రతీరోజూ అన్నదానం, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు ఇలిసిపురం మెగా యూత్‌సభ్యులు అందరూ తమకు ఎంతగానో సహకరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఇలిసిపురం మెగా యూత్ అప్పు, వాసు, భాస్కర్, నాని, మోహన్, నోము పాల్గొన్నారు.



## సెప్టెంబరు 24న ఘంటసాల బయోపిక్ ప్రదర్శన




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

సెప్టెంబరు 24న సినీ గేయ నేపథ్య గాయకులు, ఘంటసాల బయోపిక్ నగరంలోని చంద్రమహాల్‌లో ప్రదర్శిస్తున్నట్లు ఘంటసాల అభిమానం సంఘం అధ్యక్షులు బగాది కూర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి నటుకుల మోహన్ మాట్లాడుతూ ఈ మహత్తర కార్యక్రమంలో ఘంటసాల అభిమానులతో పాటు, జిల్లా ప్రజానీకమంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఘంటసాల అభిమాన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వైకల్య నిర్ధారణ పరీక్షలు ఎఫ్ఐఆర్ నమోదు చేయండి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



నకిలీ దివ్యాంగ సర్టిఫికేట్లతో పెన్షన్లు పొందుతున్నారని వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వెంటనే వీరి పెన్షన్లు రద్దు చేయాలని, వీరు ఈ నకిలీ దివ్యాంగ సర్టిఫికేట్ల ద్వారా ఇతర ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందకుండా, వీరి దివ్యాంగ సర్టిఫికేట్లను సదరం పోర్టల్ నుంచి తొలగించాలని దివ్యాంగుల ప్రతినిధి, బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ చల్లా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎచ్చెర్ల మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన 20 మందిని, జలుమూరు మండలం సైరిగాం గ్రామానికి చెందిన 33 మందిని, వైద్య పరీక్షల కోసం రిమ్స్ హాస్పిటల్‌లో వైద్యుల బృందం పరీక్షలు నిర్వహించగా, సుమారు 37 మంది హాజరు కాగా, మూడొంతులు పైగా నకిలీ ధృవపత్రాలని నిర్ధారించారని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈఎన్‌టీకి సంబంధించి కొంతమందికి వేరే పరీక్ష నిర్వహించాలని, వారం రోజుల్లో వారిని పరీక్షిస్తామని రిమ్స్ ఆసుపత్రి వైద్యాధికారులు తెలిపినట్లు చెప్పారు. వీరు ఇప్పటికే తీసుకున్న పెన్షన్ల డబ్బులను రికవరీ చేయాలని, వీరికి నకిలీ వికలాంగ ధ్రువీకరణ పత్రాలను జారీ చేసిన డాక్టర్లపై పోలీసు కేసులు నమోదు చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. ఇబ్రహీంబాద్ గ్రామంలో 20 మందికి, సైరిగాం గ్రామంలో 33 మందికి విచారణకు రమ్మని నోటీసులు ఇచ్చి వైద్య పరీక్షలు నిర్వహించిన అధికారులు, తోలాపి గ్రామంలో 45మంది నకిలీ దివ్యాంగ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు పొందారని ఫిర్యాదు అందినా, విచారణ కమిటీ వేసినా, వారిని గుర్తించ లేకపోతున్నామని విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు కె.కవిత చెపుతున్నారని, దీనిపై కలెక్టర్ స్పందించి, వారికి కూడా నోటీసులు పంపి, వైద్య పరీక్షలు చేయించాలని ఆయన కోరారు.

# వృద్ధులకు వస్త్రాలు పంపిణీ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)


పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా బుధవారం ఆయన అభిమానులు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం నిరుపేద వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ మెగా అభిమాన సంఘాల ప్రెసిడెంట్ ఎస్.సిద్ధయ్య, కొమర మురళీ, కె.లక్ష్మణ, గనగల కొర్లయ్య, ఎస్.సత్యం, సీహెచ్ కన్నారావు, పేర్ల మోహన్, ఎస్.అప్పలరాజు, ఎం.రాజేష్, పాకల వినోద్, వర్మ, కొమర శంకర్, కొండా సింహాచలం, రవిశేఖర్, బి.లక్ష్మణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు. గురువారం మెగా అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు సిద్ధయ్య తెలిపారు.



## ఎస్డీపీ అందించిన విద్యార్థి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఎల్.ఎన్.పేటకు చెందిన బి.శంకరరావు ప్లేట్‌లెట్స్ కౌంట్ 40 వేలకు పడిపోవటంతో చికిత్స నిమిత్తం స్థానిక ద్వారకామయి వైద్యశాలకు వెళ్లారు. వైద్యుల సలహామేరకు ఓ పాజిటివ్ ఎస్డీపీ అవసరమని తెలిపారు. ఈ విషయం సుప్రజ రౌత్, అల్లాడ నవీన్‌లకు తెలపగా, అరసవల్లి బొంపడవీధికి చెందిన వి.మహేష్‌తో మాట్లాడగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన ఎస్డీపీని ఇండియన్ రెడ్‌క్రాస్ శ్రీకాకుళం బ్లడ్ సెంటర్లో అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మహేష్‌ను అభినందించారు. విద్యార్థిగా ఉంటూ సేవలో భాగంగా అత్యవసర పరిస్థితిలో ఎస్డీపీ అందించి ఒకరి ప్రాణాలను కాపాడటం హర్షణీయమని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహనరావు అన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధి నంది ఉమాశంకర్, సురేష్, నారాయణ, మేనేజర్ అయేషా బేగం, బ్లడ్‌బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీకాకుళ ఉద్యమ సాహిత్య ఆణి'ముత్యం'

(సత్యంన్యూస్, పలాస)

పరిశోధక రచయిత ముత్యం ఆకస్మిక మృతి సాహిత్య సాంస్కృతిక రంగానికి తీరని లోటని, తన సాహిత్య సృజన, పరిశోధన ద్వారా శ్రీకాకుళం ఆణిముత్యంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనంలో బుధవారం ప్రజా సంఘాలు ఉమ్మడిగా నిర్వహించిన ముత్యం సంతాప సభకు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ అధ్యక్షత వహిస్తూ డాక్టర్ ముత్యం జీవితం చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. తొలుత ముత్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజా సంఘాల నాయకులు, సాహితీ సాంస్కృతిక మిత్రులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ప్రజా కళామండలి నాయకులు కొర్రాయి నీలకంఠం, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకురాలు పి.అరుణ, ప్రజా రచయితలు వంకల రాజారావు, వినోద్ కుత్తుం, కళాకారులు నిరంజన్ పాణిగ్రాహి, నారాయణ, రాపాక మాధవరావు, జడే అప్పయ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.



## ముత్యం అస్తమయం తీరనిలోటు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రముఖ సాహితీవేత్త, దార్శనికుడు ఆచార్య డాక్టర్ కె.ముత్యం మృతి తెలుగు సాహిత్యానికి తీరని లోటని తెలుగు రచయితల వేదిక(తెరవే) అధ్యక్ష, కార్యదర్శులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో నివాళులర్పించారు. జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాకొద్దీ తెల్లదొరతనం అంటూ సింహగర్జన చేసిన కవి గరిమెళ్ల సత్యనారాయణ, విప్లవకవి పాణిగ్రాహి సుబ్బారావు తదితర ప్రముఖుల సాహిత్యంపై విశిష్ట రచనలు అందించిన మహానుభావుడని శ్లాఘించారు. మరో స్వాతంత్ర్య యోధుడు పుల్లెల శ్యామసుందరావు జీవిత చరిత్రను సమగ్రంగా రాసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. శ్రీకాకుళం గిరిజనోద్యమంపై ఎన్నో రచనలు చేసి చైతన్యం కలిగించారని అన్నారు. ఆయన తెలంగాణాకు చెందిన రచయిత అయినప్పటికీ శ్రీకాకుళం జిల్లాపై ఎనలేని అభిమానాన్ని కనబరిచారని అన్నారు. జిల్లాలో జరిగిన అనేక సాహిత్య సభల్లో పాల్గొనడం విశేషమని నాగేశ్వరరావు, రమణమూర్తి వ్యాఖ్యానించారు.

# రాజకీయ విలువలకు కేరాఫ్.. కొన్ని కథలు!

**"సార్.. ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారు లైన్‌లో ఉన్నారు.. మీతో మాట్లాడుతారట"** ఫోన్ పట్టుకుని వాజ్‌పేయి దగ్గరికి వచ్చి చెప్పాడు ఆయన వ్యక్తిగత కార్యదర్శి.


ఫోన్ అందుకున్న వాజ్‌పేయి ప్రధానమంత్రితో రెండు నిమిషాలు మాట్లాడారు. ఫోన్ పెట్టేసి కార్యదర్శి వంక చూసి వాజ్‌పేయి.. **"మనం ప్రధానమంత్రితో పాటు ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాల్గొనటానికి అమెరికా వెళ్తున్నాం.. ఏర్పాట్లు చూడండి"** అనడంతో తను విన్నది నిజమేనా అని ఆశర్యంతో మరోమారు అటల్జీని అడిగి కన్ఫర్మ్ చేసుకున్నాడు కార్యదర్శి.

**"సార్.. పత్రికలకు ప్రెస్‌నోట్ పంపమంటారా?"** నసిగాడు కార్యదర్శి. వాజ్‌పేయి ఒక్క క్షణం అతని వంక చూసి నవ్వుతూ.. "నిక్షేపంగా" అన్నారు.

ఈ వార్త అప్పట్లో ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ, అటు బీజేపీలోనూ పెద్ద దుమారం సృష్టించింది. రాజీవ్ గాంధీ నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీలో సీనియర్లు సైతం ముక్కున వేలేసుకున్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి హోదాలో ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సమావేశానికి అటెండ్ అవుతూ ప్రతిపక్ష పార్టీ నేతను వెంటపెట్టుకెళ్లటం ఏంటి? అంటూ పార్టీలో సన్నాయి నొక్కులు నొక్కారు. కానీ రాజీవ్‌గాంధీ మాత్రం వాజ్‌పేయిని తీసుకెళ్లడం వెనుక అసలు కారణాన్ని ఎవరికీ చెప్పలేదు! ఆయన మరణానంతరం వాజ్‌పేయే అసలు విషయాన్ని ప్రపంచానికి చెప్పారు.. అన్‌టోల్డ్ వాజ్‌పేయి అనే పుస్తకం ద్వారా..!



ఆ పుస్తకంలో ఆయన ఏం చెప్పారంటే.. 1985లోనే నాకు ఒక కిడ్నీ దెబ్బతిని వైద్యం తీసుకుంటున్నా.. 1988 నాటికి రెండో కిడ్నీ కూడా దెబ్బతింది. డాక్టర్లు తక్షణం వైద్య చికిత్స అవసరమన్నారు. ఇక్కడ కన్నా అమెరికాలో మెరుగైన వైద్యం అందుబాటులో ఉన్నందున అక్కడికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న రాజీవ్ గాంధీ ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సమావేశానికి నన్ను కూడా వెళ్లాలని ఫోన్‌లో కోరారు. చివరగా ఆయన ఒక మాట చెపుతూ **"అటల్ జీ.. ఈ పర్యటనను పూర్తిగా మీ వైద్యానికి ఉపయోగించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇండియాకి రండి.."** అని చెప్పారు




**"ఈ రోజు నేను ప్రాణాలతో ఉన్నానంటే అది రాజీవ్‌గాంధీ నాకు చేసిన ఉపకారం వల్లనే. నా కన్నా ఇరవై ఏళ్ల చిన్నవాడు అయిన రాజీవ్ నాకు తమ్ముడిలాంటి వాడే"..** అని వాజ్‌పేయి ఆనాటి సంఘటనలను గుర్తుచేసుకున్నారు.

పొద్దున్న లేస్తే ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకునే అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు రాజకీయాలు పక్కన పెట్టి అప్పుడప్పుడన్నా నైతిక విలువలు పాటించాలన్న సూత్రం ఇలాంటి విషయాలు తెలుసుకుని అయినా పాటిస్తే బాగుండు..!

**- తుర్లపాటి పరేష్**

## మలయాళ సినిమా పరువు పాయే..!

(మొదటిపేజీ తరువాయి)

దీనిబట్టి తెలుస్తోంది. కొంతమంది నిర్మాతలు, దర్శకులు, నటులు, ప్రొడక్షన్ యూనిట్ ఒక పవర్ నెక్సస్‌గా ఏర్పడి ఈ దారుణాలకు ఒడిగట్టినట్టు స్పష్టమవుతోంది. ఇది కేరళలో బయటపడింది. మిగిలిన చోట్ల గుంభనంగా ఉంది. అంతే తేడా!

మరి ఇలాంటి నివేదిక వెల్లడయితే కమ్యూనిస్టు పార్టీలపై విషం చిమ్మే ఇతర పార్టీలు ఊరుకుంటాయా? వెంటనే తమ విమర్శన అస్త్రాలు సంధిస్తున్నాయి. కేరళకు చెందిన కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు శశిథరూర్ కేరళ ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోసారు. ప్రభుత్వం ఇలాంటి నివేదికను ఐదేళ్ల పాటు తొక్కిపట్టి ఉంచడం అవమానకరమే కాదు ఆశ్చర్యకరం అని కూడా అన్నారు. అంతేకాకుండా మహిళా ఐపిఎస్ అధికారులతో ఒక కమిటీ రూపొందించి, నివేదికలో బాధితులు పేర్కొన్న విషమకరమైన పరిస్థితులపై లోతైన విచారణ చేయాలని కేరళ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కేరళ మహిళా కమిషన్ కూడా సత్వరం స్పందించి, సంబంధిత అధికారులు వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించారు. పోష్ చట్టం ప్రకారం, మహిళలందరికీ పని ప్రదేశాలలో లైంగిక అత్యాచారాల నిరోధక వాతావరణం ఉండాలి. అయితే వ్యక్తిపూజ అత్యున్నత స్థాయిలో ఉన్న సినిమారంగంలో ఆ వాతావరణం లేదని హేమ కమిటీ నివేదిక విచారం వ్యక్తం చేసింది. ఇందులో తమ చేదు అనుభవాలను వివరించిన మహిళల వివరాలను గోప్యంగా ఉంచినప్పటికీ, ఈ నివేదిక ఆధారంగా సంబంధిత నేరాలకు పాల్పడిన వారిపై ప్రాథమిక దర్యాప్తు నివేదిక (ఎఫ్ఐఆర్) నమోదు చేయాలని చివర్లో ఈ నివేదిక కోరడం ఒక కొసమెరుపు. గుప్పెడు మంది మగ నటులు, దర్శకులు, నిర్మాతల చేతుల్లో మలయాళ సినిమా పరిశ్రమ విలవిల్లాడుతోందని నివేదికలో వాపోయారు. సినిమా రంగంలో మొత్తం 30 వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా సినీ కార్మికులు 17 రకాలైన వివిధ రూపాల లైంగిక హింసను, వివక్ష, దోపిడీలను ఎదుర్కొంటున్నారని వివరించారు. కాగా హేమ కమిటీలో విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.హేమతో పాటు, సీనియర్ తెలుగు సినీనటి శారద, విశ్రాంత ఐయ్యేఎస్ అధికారి కె.బి.వల్సల కుమారి ఉన్నారు. మరి ఇలాంటి పైశాచికత్వం కేవలం కేరళకే పరిమితమా అంటే కాదనే చెప్పాలి. కేరళలో ఆ తేనెతుట్టెను కదిపారు. మిగిలిన చోట్ల గుంభనంగా ఉంది. అదే తేడా. మిగతా స్టోరీ అంతా షేమ్ టూ షేమ్. పేర్లు మారుతాయి. అంతే!













## సుప్రీం తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకం



(సత్యంన్యూస్, ఇచ్ఛాపురం)

ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగానికి వ్యతిరేకమని ఇచ్ఛాపురం దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు సల్ల దేవరాజు అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కుల వర్గీకరణను వ్యతిరేకంగా ఇచ్ఛాపురంలో బుధవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాజ్యాంగానికి లోబడి మాత్రమే తీర్పు ఇవ్వాలని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీర్పు ఇవ్వడం రాజ్యాంగాన్ని ధిక్కరించడమేనన్నారు. ఇది షెడ్యూల్డ్ కులాలు, తెగల ఐక్యతను విచ్ఛిన్నం చేసి, రాజ్యాంగం ప్రాథమిక ఆర్టికల్స్ పరిగణనలోకి తీసుకోకుండా ఎస్సీ ఎస్టీలకు క్రీమీ లేయర్ ద్వారా ప్రాతినిధ్యాన్ని తొలగించడానికి వ్యతిరేకిస్తూ భారత్‌బంద్‌కు పిలుపు ఇచ్చినట్టు తెలిపారు. గౌరవాధ్యక్షుడు డాక్టర్ నగిరి మోహనరావు మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు, తెగల కింద కులాల వర్గీకరణ ఏర్పడితే రోస్టర్ ప్రకారం సరైన ప్రాతినిధ్యం లభించదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం బస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాసన్నపేట వరకు ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు నూతలపాటి బాబూరావు, కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్, జడ్డిడి కృష్ణంరాజు, పందిరి లోకేష్, గోలియా ప్రకాష్, దడ్డ గిరీష్, చక్రధర్, గువ్వాడ ప్రదీప్, మద్దిలి కేశవరావు, జడ్డిడి రాజా రావణ్, డి. వెంకటరావు, బుస్క ఈశ్వరరావు, బర్రు చంద్రశేఖరం తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణంగా 'భారత్ బంద్'

(సత్యంన్యూస్, పాలకొండ)

కనీవినీ ఎరుగని రీతిలో డివిజన్ కేంద్రంలో మాలలు భారత్ బంద్ సంపూర్ణంగా విజయవంతం చేసి కదం తొక్కారు, తెల్లవారు జామునే బస్సు డిపో వద్దకు చేరుకొని ఆర్టీసీ బస్సులు అడ్డుకొని డిపోకే పరిమితం చేసారు. పౌర రవాణా వ్యవస్థని స్తంభింపచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు గట్టిగా నిరసన తెలిపారు. నగరానికి ఇరువైపులా ట్రాఫిక్ దాదాపు ఐదు కిలోమీటర్లు స్తంభించింది. నగరంలో దళిత యువత జేఏసీ నాయకులు బైక్‌పై తిరుగుతూ పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ కూడా మూయించారు. కిరాణా వర్తక సంఘాలు కూడా బంద్‌కి నిర్వాహకుల పిలుపుమేరకు స్వచ్ఛందంగా సహకరించారు. సుప్రీం తీర్పుని వర్గీకరణ వ్యతిరేకవాదులు గట్టిగా నినదించారు. స్కూల్స్, కాలేజీలు, కూడా పూర్తిస్థాయిలో మూతపడ్డాయి. అనంతరం వర్గీకరణ భూతం దిష్టిబొమ్మ దగ్ధం చేసి కార్గిల్ సెంటర్‌లో పెద్ద ఎత్తున మానవ హారం చేసారు. కార్యక్రమంలో డివిజన్ దళిత సీనియర్ నాయకులు ఎద్దు లిల్లీ పుష్పనాదం, రాష్ట్ర మాల ఉద్యోగుల కన్వీనర్ నూతులపాటి భరత్ భూషణ్‌రాజ్, జిల్లా వర్గీకరణ వ్యతిరేక సమితి అధ్యక్షులు బత్తిన మోహనరావు, కొంచాడ జాన్, తిర్లంగి ఉపేంద్ర, ఉద్యోగ నాయకులు బబ్బురు గణేష్, జీవరత్నం, గణేష్, నాగరాజు, శంకరరావు పాల్గొన్నారు.



## పివిటిజి జాతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

పర్టిక్యులర్ వల్నర్ బుల్ ట్రైబల్ గ్రూపులు (పివిటిజి) అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కేంద్ర గిరిజన సంక్షేమ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఆర్.సుబ్రహ్మణ్యం కలెక్టర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి (పీఎం జన్మాన్ పై) గృహ నిర్మాణాలు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్యం, గిరిజన సంక్షేమం, పంచాయతీ రాజ్, తదితర శాఖలపై ఆయన కలెక్టర్లతో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మందస మండలం చీపి, కొత్తూరు మండలం అడ్డంగి, నందిగాం మండలం పెదగురువూరు గ్రామాలను మోడల్ గ్రామాలుగా అభివృద్ధి చేయడానికి గుర్తించినట్లు వివరించారు. జిల్లాలో ఉన్న పివిటిజి గ్రామాల గుర్తింపును ఆయన తెలిపారు. జిల్లాలో 534 పివిటిజి హేబిటేషన్లు ఉన్నాయని తెలుపుతూ, పివిటిజిలు నివసిస్తున్న గ్రామాల్లో మౌలిక వసతులపై వివరించారు. విద్యుత్, రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు స్థలాలు గుర్తించామని, కొన్నిచోట్ల భూ సమస్య ఉందని, తహసీల్దార్లుతో చెప్పి క్లియర్ చేస్తామన్నారు. మొబైల్ నెట్‌వర్క్‌పై బీఎస్ఎన్ఎల్ అధికారులతో సమావేశం జరిపి టవర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ, సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం.శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ ఇన్‌ఛార్జి పీడీ నగేష్, పంచాయతీరాజ్ శాఖ, వైద్యఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నూతన సీఐ బాధ్యతలు స్వీకరణ

(సత్యంన్యూస్, ఆమదాలవలస)

ఆమదాలవలస నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పి.సత్యనారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు విధులు నిర్వహించిన సీఐ దివాకర్ యాదవ్ విశాఖపట్నం వీఆర్‌పై వెళ్లారు. నూతన సీఐ సత్యనారాయణ గతంలో యల్లంపేట, పార్వతీపురం మన్యం జిల్లాలో విధులు నిర్వహించి బదిలీపై ఆమదాలవలస వచ్చారు.



## కోల్‌కతా ఘటనపై కొవ్వొత్తుల ర్యాలీ




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

కోల్‌కతాలో పీజీ వైద్య విద్యార్థినిపై చోటుచేసుకున్న అమానవీయ, పాశవిక అత్యాచార, హత్య ఘటనను నిరసిస్తూ మంగళవారం సాయంత్రం జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఏడురోడ్ల జంక్షన్ నుంచి సూర్యమహల్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ కొవ్వొత్తుల ప్రదర్శన నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ అత్యాచారంతో హత్య గురైన డాక్టర్‌కు న్యాయం జరగాలని, సమాజంలో ఏ ఒక్క ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా ప్రజలు గొంతు వినిపించాలని అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గ, పట్టణ ముఖ్య నాయకులు, వీరమహిళలు కొండా ఉదయశంకర్, గురుప్రసాద్ గౌడ్, పాండ్రంకి రాజేష్ నాయుడు, మామిడి విష్ణు, విష్ణు ప్రియాంక, కీర్తి సుశీల, వారధి వరలక్ష్మి, బొడ్డి లక్ష్మీమోహన్, కళ్యాణి పర్యవేక్షణలో నిర్వహించిన ర్యాలీలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ముఖ్య నాయకులు, ఎచ్చెర్ల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ విశ్వక్ షేన్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు, భూపతి అర్జున్‌కుమార్, చిట్టి భాస్కర్, కొంద్రు వరప్రసాద్ యాదవ్, మహమ్మద్ రఫీ, బొట్టా శంకర్ యాదవ్, మణికంఠ, నీలిమ, రాజేష్, మహేష్, మనోహర్, అనిల్, రావాడ కామేష్, ప్రదీప్, నవీన్, గౌరీ, నిఖిల్, ఇళయజ్, కొర్లయ్య, చందు, సాయి తిరు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సెబీ ఛైర్మన్ అక్రమ పెట్టుబడులు

### విచారణకు కాంగ్రెస్ డిమాండ్
### గురువారం విశాఖలో ధర్నా




(సత్యంన్యూస్, విశాఖపట్నం)

షేర్ మార్కెట్లో అక్రమాలను అడ్డుకోవాల్సిన కీలక పదవిలో ఉన్నవారే అక్రమాలకు పాల్పడ్డాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా వాటిలో భాగస్వాములవుతున్నారని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ కార్యదర్శి, సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితుడు గురుదీప్‌సింగ్ చప్పల్ విమర్శించారు. బుధవారం విశాఖలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో షేర్ మార్కెట్‌ను పర్యవేక్షించే సెబీ సంస్థ అధ్యక్ష పదవిలో ఉన్న మాధవి పూరీ బుచ్ ఇప్పటికే అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నా అదానీ గ్రూప్ సంస్థల్లో రూ.20వేల కోట్లు పెట్టుబడి పెట్టడం వారి అక్రమాలకు సహకరించడమే అవుతుందన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో మాధవి బుచ్ సెబీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకోవాలని లేదా ప్రభుత్వమే ఆమెను తప్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై జేపీసీ(జాయింట్ పార్లమెంటరీ కమిటీ) లేదా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా గురువారం అన్ని ఈడీ కార్యాలయాల వద్ద ధర్నా చేయాలని కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా విశాఖలో నిర్వహించే ధర్నాలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



## రోడ్డుపై నిలిచిన వాహనం.. ప్రమాదాలకు ఆహ్వానం

(సత్యంన్యూస్, ఆమదాలవలస)

అలికాం-బత్తిలి ప్రధాన రహదారిలో జొన్నవలస కూడలి వద్ద గత వారం రోజులుగా ఓ వాహనం మరమ్మతుతో నిలిపివుండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక బైకులు ఢీకొంటున్నాయి. గత రెండు రోజుల్లో బురిడివలస గ్రామానికి చెందిన ఓ వాహనదారుడు నిలిపివుంచిన వాహనాన్ని ఢీకొని గాయపడ్డాడు. సరుబుజ్జిలికి చెందిన మరో వాహనచోదకుడు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు భోగట్టా. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సదరు వాహనాన్ని తొలగించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## సెబ్‌తో ఎక్సైజ్ మొత్తం గబ్బు!

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా ప్రభుత్వానికి రూ.75,284 కోట్ల ఆదాయం లభించగా, వైకాపా అధికారంలోకి వచ్చాక 2019-24 మధ్య కాలంలో రూ.1.10 కోట్లకు పెరిగింది. మద్యం వ్యాపారాన్ని స్వయంగా నిర్వహించాలని నిర్ణయించిన వైకాపా సర్కారు మద్యం దుకాణాల సంఖ్యను తగ్గించేసి, సొంతంగా వాటిని ఏర్పాటు చేసింది. మరోవైపు బ్రాండెడ్ మద్యం స్థానంలో చీప్ లిక్కర్‌నే అధిక ధరలకు విక్రయించి ఆదాయం పెంచుకుంది. మద్యం అక్రమాల నియంత్రణ పేరుతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను తెరపైకి తెచ్చింది. ఈ వ్యవస్థ వల్ల అక్రమాలు తగ్గకపోగా మరింత పెరిగాయి. ప్రభుత్వ మద్యం షాపుల్లో సెబ్ ఉద్యోగులు తలదూర్చి అక్కడ పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బందితో అక్రమాలు చేయించి విచ్చలవిడిగా అక్రమార్జనకు పాల్పడ్డారు. మద్యం దుకాణాల్లో సిబ్బంది నియామకాల్లోనూ అవకతవకలకు పాల్పడ్డారు. సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులకు మద్యం సరఫరా చేయడంలో సెబ్ అధికారులే కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వం సరఫరా చేసే చీప్ లిక్కర్‌ను బ్రాండెడ్ మద్యం బాటిల్స్‌లో నింపి విక్రయించిన ఘటనలు అధికారుల తనిఖీల్లో వెలుగుచూశాయి. గత ఏడాది డిసెంబర్ 7న పోలాకి మండలం పిన్నింటిపేట ప్రభుత్వ మద్యం దుకాణంలో 44 కల్తీ క్వార్టర్ మద్యం బాటిల్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకుని సిబ్బందిని అరెస్టు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా వాటిని మేనిప్యులేట్ చేసి అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలున్నాయి.

### ఇసుక, నాటుసారాల్లోనూ వసూళ్లు

ఇసుక, మట్టి తవ్వకాల నియంత్రణ బాధ్యతను అప్పగించిన తర్వాత సెబ్ అధికారులు సహజవనరుల దోపిడీకి కూడా తెర తీశారని, నాటుసారా తయారీదారుల వద్ద మంత్లీలు తీసుకున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా రాష్ట్రంలోకి తరలించడంలో వైకాపా నాయకులకు సహకరించారనే ఆరోపణలున్నాయి. ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణాలో సెబ్ అధికారులు తలదూర్చి రూ.లక్షల్లో సంపాదించగా, కొన్నిచోట్ల లా అండ్ ఆర్డర్ పోలీసులు వీరితో చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి సొంత ఆదాయం పెంచుకుంటూ వచ్చారు. సెబ్ అధికారులుగా వ్యవహరించిన వారంతా మందస, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, మెళియాపుట్టి, కొత్తూరు, పాతపట్నం తదితర ప్రాంతాల్లో నాటుసారా తయారీదారులతో చేతులు కలిపి మంత్లీలు వసూలుచేశారు. గత నెలాఖరు వరకు ఇసుక అక్రమ రవాణా చేసే లారీల నుంచి రూ.1500 చొప్పున వసూలు చేశారు. ఉన్నతాధికారులు వారించినా వినకుండా ఇసుక లారీలను జాతీయ రహదారిపై నిలిపి మరీ వసూళ్లకు పాల్పడ్డారు. నాగావళి, వంశధార, మహేంద్రతనయ, బాహుదా నదీ ప్రాంతాల్లో సెబ్ అధికారుల ఇసుక దోపిడీకి అంతు లేకుండా పోయింది.

### అక్టోబర్ నుంచి కొత్త పాలసీ

అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యం తక్కువ ధరకే అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అక్టోబర్ ఒకటో తేదీ నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ తీసుకురావడానికి ఎన్డీయే ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వ ఆదాయానికి ఢోకా లేకుండా మద్యంపాలసీ ఉండేలా కసరత్తు చేస్తున్నారు. దీనికోసం రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, కేరళ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో అధికారుల బృందాలు పర్యటించి అక్కడి విధానాలను అధ్యయనం చేశాయి. మద్యం ధరలను సగానికి పైగా తగ్గిస్తారని మద్యం ప్రియులు ఆశతో ఎదురుచూస్తున్నారు. సంపన్నులు ప్రీమియం మద్యం బ్రాండ్‌లు అందుబాటులోకి వస్తే చాలని కోరుకుంటున్నారు. సెబ్ రద్దుతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారులంతా ఎక్సైజ్ అధికారులుగా మారిపోనున్నారు. నూతన మద్యం పాలసీ అమల్లో వీరే కీలకం కానున్నారు.

### కొత్త పాలసీతో బార్లకు ముప్పు

ప్రభుత్వం తీసుకురానున్న కొత్త పాలసీతో ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న బార్లకు నష్టం చేకూరుతుందని, మరో ఏడాది వరకు ప్రభుత్వ మద్యం దుకాణాలే కొనసాగించి బార్ల లైసెన్స్‌లు ముగిసిన తర్వాత కొత్త విధానాన్ని అవలంభించాలంటూ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ సంఘం తరఫున రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్రకు కొద్ది రోజుల క్రితం వినతిపత్రం ఇచ్చారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో శ్రీకాకుళం లాంటి జిల్లాలో ఒక బార్‌కు 7.50 లక్షల నాన్ రిఫండ్ అప్లికేషన్ ఫీజుతో పాటు ఏడాదికి రూ.35 లక్షల బేసిక్ ఫీజు, రూ.5 లక్షల లైసెన్స్ ఫీజుగా నిర్ధారించి దాని మీద బిడ్డింగ్‌కు పిలవడంతో సగటున రూ.42 లక్షలకు ఒక్కో బార్‌ను సొంతం చేసుకున్నారు. వీటి కాలపరిమితి మూడేళ్లు. అయితే గత ప్రభుత్వం బేసిక్ ఫీజు, లైసెన్స్ ఫీజు కలిపి రూ.40 లక్షలయితే ప్రతీ ఏడాది దాని రెన్యువల్‌కు 10శాతం పెంచాలనే నిబంధన విధించింది. ఈ లెక్కన ఒక బార్ ఏడాదికి రూ.50 లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఈ నెల 20 లోపు ఈ సొమ్ములు చెల్లించాల్సి ఉంది. కానీ కొత్త మద్యం పాలసీ వల్ల బార్ అండ్ రెస్టారెంట్లు నడవవని భావిస్తున్న ఈ వ్యాపారస్తులు తమ లైసెన్స్ గడువు ముగిసేవరకు ప్రభుత్వ షాపులే ఉంచాలని కోరుతున్నారు. అందుకే ఇంతవరకు ఎవరూ రెన్యువల్ ఫీజులు కట్టలేదు. కేవలం ఎక్సైజ్ సిబ్బంది వద్ద మొహమాటానికో, ఒత్తిడికో నామ్‌కే వాస్తేగా రూ.5లక్షలు చొప్పున చెల్లించి చేతులెత్తేశారు. విజయనగరం జిల్లాలో 23 బార్లు ఉంటే ఇందులో ఒక్కరు కూడా పైసా కట్టలేదు. మన జిల్లాలో 18 బార్లు ఉంటే, అందులో 10 బార్లు కొద్ది మొత్తం చెల్లించి తమ వల్ల కాదని మొండికేస్తున్నాయి. అక్టోబరులో కొత్త మద్యం పాలసీ వచ్చి నవంబరులో ఆక్షన్లు ముగిస్తే ప్రైవేటు వ్యాపారులు రంగంలోకి దిగుతారు. ప్రస్తుతం ప్రభుత్వ షాపుల మాదిరిగా 10 గంటలకు తెరవడం, రాత్రి 9 గంటలకు మూసేయడం, అడిగిన బ్రాండు లేదనడం వంటివి కుదరదు. ప్రస్తుతం లైసెన్స్ ఫీజులు ఎక్కువైనా సెబ్ పరోక్షంగా సహకరిస్తున్నందున బార్లలో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు మద్యాన్ని విక్రయించగలుగుతున్నారు. బార్లలో అమ్మే మందుకు నిర్దిష్ట ధరంటూ ఏదీ లేదు. కారణం.. ప్రభుత్వ లైసెన్స్ ఫీజు ఆ విధంగా ఉండటమే. ఇప్పుడు ప్రైవేటు చేతికి మద్యం షాపులు వస్తే బార్లకు ధీటుగా తయారవుతాయి. దీనికి తోడు పక్కనే తాగడానికి పర్మిట్ రూమ్‌లకు కూడా ప్రభుత్వం అవకాశమిస్తుంది. దీంతో బార్ల వ్యాపారం పూర్తిగా కుదేలైపోతుంది. నిబంధనల మేరకు మరో ఏడాది కూడా వీరు రూ.50 లక్షల వరకు రెన్యువల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అందుకే కొత్త పాలసీలో బార్ల లైసెన్స్ ఫీజును తగ్గించే విధంగా నిర్ణయం తీసుకోవాలని, లేదూ అంటే పాలసీని మరో ఏడాదికి గాని అమలుచేయొద్దని కోరుతున్నారు.

## కేజీబీవీలో 265 మంది విద్యార్థినిలకు కంటిపరీక్షలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)


జాతీయ అంధత్వ, దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి కేజీబీవీ పాఠశాలలో 265మంది విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించామని సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.సంధ్యారాణి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రతి విద్యార్థి తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు. దృష్టిలోపం ఉన్నట్లయితే ముందుగానే గుర్తించి కళ్ళద్దాల ద్వారా సవరిస్తామన్నారు. ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కే దాస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ పి.సుజాత, ఆరోగ్య విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైకాపా కార్యకర్తకు రూ.5లక్షలు సాయం

(సత్యంన్యూస్, టెక్కలి)

కోటబొమ్మాళి మండలం నిమ్మాడ పంచాయతీ చిన్న వెంకటాపురం గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్త తోట మల్లేష్‌పై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడికి పాల్పడటంతో ఆయన మృతిచెందిన విషయం విదితమే. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మల్లేష్ కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దీనికి సంబంధించిన చెక్కును మంగళవారం మబగాంలో జరిగిన కార్యక్రమంలో వైకాపా జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్‌లు మృతుని భార్య ఆదిలక్ష్మి, కుమారుడు మాధవరావులకు అందజేశారు. కార్యక్రమంలో కోటబొమ్మాళి ఎంపీపీ రోణంకి మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైకాపా నాయకులు అన్నెపు రామారావు, సంపతిరావు హేమసుందర్‌రాజు, దుక్క రామకృష్ణ, పేడాడ వెంకట్రావు, కాళ్ల సంజీవరావు, మెండ తాతయ్య, గురువెల్లి సూర్యప్రకాష్, పోలాకి మోహనరావు, చిన్ని జోగారావు యాదవ్, బొడ్డు అప్పన్న పాల్గొన్నారు.



## వైద్యసిబ్బంది రక్షణకు సమగ్రచట్టం చేయాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

కోల్‌కతాలో వైద్యవిద్యార్థినిపై అత్యాచారం, హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం వెంటనే చేయాలని సిటు జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికోపై అత్యాచారం, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, పని ప్రదేశాల్లో మహిళలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం తీసుకురావాలని కోరుతూ శ్రీకాకుళం అంబేద్కర్ జంక్షన్ వద్ద సిటు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ త్వరితగతిన పూర్తిచేసి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో సిటుతో పాటు సాహితీస్రవంతి, పట్టణ పౌరసంక్షేమ సంఘం, వివిధసంఘాల నాయకులు కృష్ణవేణి, ఎం.ఆదినారాయణమూర్తి, కె.సూరయ్య, కె.శ్రీనివాస్, ఎం.గోవర్ధనరావు, ఆర్.ప్రకాశరావు, టి.త్రినాథ రావు, ఎల్.రామప్పడు, ఎం.రమణ, ఏ.సత్యనారాయణ, ఎం.నాగేశ్వరరావు, సీహెచ్ సూర్యనారాయణ, పి.గోపాలరావు, ఆర్.అప్పారావు, కె.రమణ పాల్గొన్నారు.




## బాలసదనం తనిఖీ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అనకాపల్లి జిల్లాలో ఎన్జీవో నిర్వహిస్తున్న బాలల రక్షిత గృహాల్లో కలుషిత ఆహారం తిని ముగ్గురు బాలలు మరణించడంతో సీఎం ఆదేశాల మేరకు కలెక్టర్ మౌఖిక ఆదేశాలతో జిల్లా ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ అరసవిల్లిలోని బాలసదనంను సందర్శించారు. పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు, సేఫ్టీ అండ్ సెక్యూరిటీ గురించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలసదన్ శిశు గృహాల సిబ్బంది సమయానికి ఉండడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడాన్ని గుర్తించారు.



Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.